'కరీంనగర్ కదనభేరి'కి కదలిరండి

- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పిలుపు

షానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు (చొప్పదండి), మార్చి 5: కరీంనగర్‌లో ఈ నెల 12న బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే పార్లమెంటరీ స్థాయి భారీ బహిరంగ సభ కదనభేరికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పిలుపునిచ్చారు. రామడుగు మండలం షానగర్ శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం బీఆర్ఎస్ రామడుగు మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కేంద్రంతో కొట్లాడి నిధులు తీసుకువచ్చి జిల్లాను అభివృద్ధి చేశారని, కరీంనగర్ నగరాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ గ్రామాల్లో ఒక్క పనికూడా చేయలేదని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామగ్రామాన కాంగ్రెస్ అబద్ధపు హామీలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కృష్ణారెడ్డి, నాయకులు కలిగేటి లక్ష్మణ్, నాగి శేఖర్ పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై బాలలకు అవగాహన కల్పించాలి

- జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ విజయ

కలెక్టరేట్, మార్చి 5: రక్షణ చట్టాలపై బాలలకు అవగాహన కల్పిస్తూ, వారి హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ పిలుపునిచ్చారు. మహిళా శిశు సంక్షేమ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బడీడు పిల్లలంతా పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, సమాజంలో మారుతున్న పరిస్థితులకను గుణంగా పిల్లల సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, దత్తత, మత్తు పదార్థాల నియంత్రణ తదితర అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి డా.సుజాత, కార్మిక శాఖ కమిషనర్ శ్యాముల్ జాన్, డీసీపీవో శాంత తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' అర్జీలపై నిశిత పరిశీలన

దివ్యాంగురాలికి జిరాక్స్ యంత్రం అందజేస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

- సేవా కేంద్రాల్లో తప్పిదాలకు ఆస్కారం లేకుండా చర్యలు
- కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, మార్చి 5: ప్రజాపాలన దరఖాస్తులపై జిల్లాలో నిశిత పరిశీలన చేపడుతున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు ఏర్పాటు చేసిన సేవా కేంద్రాల్లో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం జరుగకుండా తగిన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అర్హులకు అన్యాయం జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత కేంద్రాల సిబ్బందిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లతో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ, గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ అమలుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం సమష్టిగా చేస్తున్న కృషితో అర్హులకు సంక్షేమ ఫలాలు అందబోతున్నాయన్నారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీపీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ పూర్తి

ఓటరు జాబితాల్లో లోటుపాట్ల సవరణ పూర్తయినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఓటరు జాబితాపై సంబంధితాధికారులతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లో జరిగిన పొరపాట్లపై కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో వచ్చిన పలు ఫిర్యాదుల మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. సమీక్షలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి డిప్యూటీ సీఈవో హరిసింగ్‌తో పాటు అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి

వేసవి నేపథ్యంలో జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా జిల్లాలో తాగునీటి సమస్య, ప్రజాపాలన కేంద్రాల పనితీరు, ఈజీఎస్ కార్యక్రమాలపై సంబంధితాధికారులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా అంశాలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీపీవో రవీందర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక ఎదుగుదలతోనే దివ్యాంగులకు భరోసా

అంగవైకల్యంతో ఏపని చేయలేని దివ్యాంగులకు ఆర్థిక ఎదుగుదలతో జీవితంపై భరోసా లభిస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళా సాధికారత పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో నగరానికి చెందిన తోట సుజాత అనే దివ్యాంగురాలికి మంజూరైన జిరాక్స్ యంత్రాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మెప్మా ఆధ్వర్యంలో ఆదర్శ సంఘం సభ్యురాలుగా కొనసాగుతున్న సుజాత, ఆత్మవిశ్వాసంతో జిరాక్స్ యంత్రం తీసుకోవడం ఆమె మొదటి విజయానికి నాంది అన్నారు. దివ్యాంగ మహిళల సాధికారత కోసం బ్యాంకర్లు మేము సైతం అంటూ ముందుకు రావడం సమాజంలో పెరుగుతున్న మానవతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, మెప్మా పీడీ రవీందర్, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ అధికారి అపర్ణరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం హర్షణీయం: డీఈవో

మానకొండూర్ రూరల్/ వీణవంక, మార్చి 5: ప్రభుత్వ పాఠశాలకు విరాళం అందించడం హర్షణీయమని డీఈవో జనార్దన్‌రావు పేర్కొన్నారు. అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన పాకాల పురుషోత్తం రెడ్డి, రామగిరి సారయ్య, రేగుల రవీందర్ సంయుక్తంగా 200 లీటర్ల మంచినీటి ఫిల్టర్ నీటి శుద్ధి యంత్రం, అలాగే బొద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సీసీ కెమెరాలు విరాళంగా అందజేయగా డీఈవో మంగళవారం ప్రారంభించారు. దాతలను అభినందించారు. అలాగే పాఠశాల హద్దులు నిర్ణయించి ప్రహరీ నిర్మిస్తామని చెప్పారు. అన్నారం, రంగపేట గ్రామాల్లో వాగేశ్వరి కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని డీఈవో సందర్శించారు. వలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెన్నమల్ల చైతన్య, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొట్ల కిషన్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీణవంక మండలం ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్‌ను డీఈవో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు హఫీజొద్దీన్, శ్రీదేవి, శిరీష, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానివ్వద్దు

కరీంనగర్ రూరల్, మార్చి 5: వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని డీఎల్‌పీవో రాంబాబు అధికారులకు సూచించారు. కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో చొప్పదండి, కరీంనగర్, కొత్తపల్లి, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి నీటి సరఫరాకు చేపట్టాల్సిన కార్యాచరణపై పలు సూచనలు చేశారు. తాగునీటి విషయంలో ప్రజలు బిందెలతో రోడ్డెక్కితే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మున్సిపల్ బడ్జెట్‌పై ప్రత్యేక సమావేశం

కొత్తపల్లి, మార్చి 5 : కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం బడ్జెట్‌పై ప్రత్యేక సమావేశాన్ని చైర్మన్ రుద్ర రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ, అంచనా వ్యయాలు, 2023-24 సంవత్సరం సవరణ అంచనా ఆదాయ వ్యయాలపై చర్చించారు. 2024-2025 సంవత్సరానికి రూ.5.89 కోట్లతో అంచనా బడ్జెట్ రూపొందించగా, ఇందులో ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్ల అంచనా ఆదాయం రూ.1.95 కోట్లు, సాధారణ నిధుల అంచనా ఆదాయం రూ.3.94 కోట్లుగా పేర్కొన్నారు. సమావేశంలో కమిషనర్ సీహెచ్ రమేశ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కరీంనగర్ నగరపాలక సంస్థలో..

కార్పొరేషన్, మార్చి 5: కరీంనగర్ నగరపాలక సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 577.52 కోట్లతో రూపొందించిన అంచనా బడ్జెట్‌పై బుధవారం ఉదయం 11 గంటలకు నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అధ్యక్షతన బల్దియా కౌన్సిల్ హాల్‌లో సమావేశం జరుగనుంది. అత్యధికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే కేటాయింపుల ఆధారంగా అధికార యంత్రాంగం భారీ అంచనాలతో బడ్జెట్ రూపొందించగా, దీనిపై పాలకవర్గ సభ్యులు ఏ మేరకు చర్చిస్తారోనన్న చర్చ సాగుతున్నది. గతంలో ఎప్పుడు కూడా బడ్జెట్ సమావేశంలో బడ్జెట్ కేటాయింపులపై పూర్తిస్థాయిలో చర్చ జరిగిన దాఖలాలు లేవు. ఈసారి అయినా బడ్జెట్ పద్దులపై చర్చిస్తారా? లేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతోనే సరిపెడుతారో చూడాలి.

హుజూరాబాద్ ఏసీపీ కార్యాలయం తనిఖీ

రాంనగర్, మార్చి 5: హుజూరాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కాగా, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కేంద్ర పారామిలటరీ సీఐఎస్ఎఫ్ బలగాలు రెండు కంపెనీలు కరీంనగర్‌కు చేరుకున్నాయి. వారితో సీపీ సమావేశమై, ఎన్నికల సందర్భంగా నిర్వహించాల్సిన విధులు, ఇక్కడి పరిస్థితులు, ఎదురయ్యే సవాళ్లపై చర్చించారు. కార్యక్రమంలో కంపెనీ కమాండర్ విక్రాంత్ షాక్కిన్, సూపర్‌వైజరీ అధికారి విజేందర్, ఏసీపీలు శ్రీనివాస్ (హుజూరాబాద్), ప్రతాప్ (ఏఆర్), సీఐ సరిలాల్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి

గంగాధర, మార్చి 5: తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 12న కరీంనగర్ పర్యటనకు రానున్న నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని మధురానగర్ చౌరస్తాలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రజలకు సేవలు అందించడమే లయన్స్ లక్ష్యం

విద్యానగర్, మార్చి 5 : ప్రజలకు అందుబాటులో అవసరమైన సేవలు అందించడమే లయన్స్ లక్ష్యమని క్లబ్ కార్యదర్శి మానువాడ శంకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన స్పెషల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ శ్రీనిధి చిట్స్ ఆఫీస్‌లో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి, శంకర్ మాట్లాడుతూ, కరీంనగర్‌లో డయాగ్నోస్టిక్స్ సిటీ స్కాన్, రేకుర్తిలోని లయన్స్ క్లబ్‌లో కంటి దవాఖానలో అనేక రకాల సేవలు అందిస్తున్నామని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సభకు క్లబ్ అధ్యక్షుడు అక్కనపల్లి అజయ్ అధ్యక్షత వహించగా, అడిషనల్ సెక్రటరీ దుద్దెల నారాయణరావు, క్యాబినెట్ సెక్రటరీ వెంకటరమణారెడ్డి, చైర్‌పర్సన్ పెద్ద విద్యాసాగర్, జోన్ చైర్‌పర్సన్ రాగి వందన, గోల్డెన్ టవర్ ప్రెసిడెంట్ శ్రీనివాసాచారి, శాతవాహన వైస్ ప్రెసిడెంట్ బాలయ్య, థర్డ్ ప్రెసిడెంట్ చిలుకూరి రాములు, మార్కెటింగ్ చైర్మన్ పాశం నరసింహారెడ్డి, అడ్వకేట్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

హుజూరాబాద్ టౌన్, మార్చి 5: పట్టణంలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ (స్కిల్ ట్రైనింగ్) కేంద్రాన్ని మంగళవారం హుజూరాబాద్ ఎస్ఐ ఎల్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మహిళలకు బాల వికాస సంస్థ మంచి అవకాశాన్ని కల్పించిందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలో మొదటి విడుతలో 11 మందికి శిక్షణ ఇప్పించనున్నట్లు బాల వికాస హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన ఫీల్డ్ కో ఆర్డినేటర్ కే సరళ తెలిపారు. కార్యక్రమంలో హుజూరాబాద్ సెంటర్ మేనేజర్ ఎండీ ఖాజాబీ, లీలా, రజిత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 5: నగరంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు, సిస్టం ఇంప్రూవ్ మెంట్ పనులు చేపడుతున్నందున బుధవారం ఉదయం 8నుంచి 10గంటల వరకు గాయత్రీ నగర్, లక్ష్మీనగర్, షాషా మహల్, మధు గార్డెన్ ఏరియా, కోతిరాంపూర్, పోచమ్మ వాడ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-1 ఏడీఈ సాయినేని నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

గన్నేరువరం, మార్చి 5: మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320జీ గవర్నర్ రాజిరెడ్డి ఆకాంక్షించారు. మండలకేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ భవన సర్వీస్ సెంటర్‌లో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కొండల్ రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్, కోదండరాములు, వెంకటరమణారెడ్డి, నారాయణరావు, గంప వెంకన్న, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీనిలయంలో విశేష పూజలు

కమాన్‌చౌరస్తా, మార్చి 5 : మాఘ బహుళ ఏకాదశి (షట్తిలా ఏకాదశి) సందర్భంగా బుధవారం అంబేద్కర్ స్టేడియం వద్ద గల శ్రీనిలయంలో శ్రీరామ సేవా తరంగిణి ట్రస్ట్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించనున్నట్లు మయూరగిరి పీఠాధిపతి నమిలకొండ రమణాచార్య స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

చొప్పదండి, మార్చి 5: గుమ్లాపూర్‌కు చెందిన గల్ఫ్ కార్మికుడు వెంకటస్వామి గౌడ్ ఇటీవల దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందగా, అతడు పని చేస్తున్న కంపెనీ నుంచి వచ్చిన రూ.15లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. చెలిమెల రమేశ్, అతడి మిత్రుల సహకారంతో దుబాయ్‌లోని కంపెనీతో మాట్లాడి రూ.15లక్షల ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చేలా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ఈ సందర్భంగా వెంకటస్వామి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాచర్ల వినయ్, రాజశేఖర్‌గౌడ్, కుమార్, రాజమౌళి, లక్ష్మయ్య, ఆనంద్, హన్మయ్య, శ్రీనివాస్, పరశురాములు, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవం

కమాన్‌చౌరస్తా, మార్చి 5: అశోక్‌నగర్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం హాల్‌లో వాసవీ వనితా క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో 'వాసవి వనితా హంగామా' పేరుతో ముందస్తు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి రేగులపాటి విజయలక్ష్మి, ప్రముఖ కవయిత్రి డాక్టర్ అడువాల సుజాత, ప్రముఖ సంగీత విద్వాంసురాలు బీ రేవతి, 46వ డివిజన్ కార్పొరేటర్ వంగల శ్రీదేవీపవన్ కుమార్, విద్యావేత్త గంజి సుజాత, యోగా గురువు అలకానందను క్లబ్బు పక్షాన ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షురాలు చెందా విజయలక్ష్మి, సెక్రటరీ నూనె పద్మావతి, కోశాధికారి పడకంటి అనురాధ, క్లబ్బు రీజినల్ చైర్‌పర్సన్ ఏ నాగరాజు, చందా రవీందర్, జైన అర్చన, నూనె పద్మావతి, అనురాధ, జంధ్యం మాధవి తదితరులు పాల్గొన్నారు.

సమస్త తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-AII

CHANGE OF NAME

★I, SYEDA ASHRAFUNNISA MASSARRAT, W/o. Syed Mohiuddin Quadri, Resident of H.No. 1-1-5, Shahsab Street of Karimnagar Town and District, Telangana, India. Changed My Name from SYEDA ASHRAFUNNISA to SYEDA ASHRAFUNNISA MASSARRAT.
NT-319985

★We PEDDAMALA RAVI & SUJATHA, R/o. 8-61, Gudem, Mustabad, Rajanna Sircilla, TS, have Changed My Son's Name from PEDDAMALA AYAAN to PEDDAMALA VEDANSH.
NT-328075

★I, MANDALA SHIRISHA, R/o. 1-161, Kothapally, Karimnagar, TS, have Changed My Name as MANDLA SHIRISHA REDDY, W/o. Mandala Chakradhar Reddy.
NT-328075

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
లైన్ ఎక్స్‌ట్రా చార్జీ 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

దరఖాస్తులకు నేడే ఆఖరు

కమాన్‌చౌరస్తా, మార్చి 5 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 1, 2, 3, 4, బ్యాంకింగ్, రైల్వే, స్టాఫ్ సెలక్షన్, ఇతర పోటీ పరీక్షలకు ఐదు నెలల ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు గడువు బుధవారంతో ముగుస్తున్నదని ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మార్చి 7 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని, మార్చి 10న నిర్వహించే పరీక్షకు హాజరు కావాలని సూచించారు.

'చాణక్య'లో ఓటింగ్‌పై అవగాహన

జమ్మికుంట, మార్చి5: నెహ్రూ యువ కేంద్రం-కరీంనగర్, శివరుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ, పీజీ కాలేజీలో మంగళవారం ఇంటెన్సివ్ ఓటర్ అవేర్‌నెస్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీవైవో వెంకటరాంబాబు, మండల తహసీల్దార్ రజిని హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ వంశీ, పవన్, అశోక్, మధుసూదన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం



గంగాధర: కురిక్యాలలో కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర, మార్చి 5: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యంగా పని చేస్తున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కురిక్యాల సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించవచ్చన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్కం అనురాధానర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, వైస్ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మాజీ సర్పంచులు మేచినేని నవీన్‌రావు, కంకణాల విజేందర్ రెడ్డి, వేముల దామోదర్, రామిడి సురేందర్, నాయకులు పాల్గొన్నారు.

నీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

చొప్పదండి, మార్చి 5: కోనేరుపల్లి, రుక్మాపూర్, చాకుంట, కొలిమికుంట, భూపాలపట్నం, వెదురుగట్ట, సాంబయ్యపల్లి, గుమ్లాపూర్, మంగళపల్లి, కుర్మపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులు రూ.70 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ-భూమారెడ్డి, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి-చందు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు తిరుపతి, ఎంపీటీసీలతోపాటు తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాల సందర్శన

చొప్పదండి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్‌తో కలిసి సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను హెచ్ఎం శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి, తహసీల్దార్ నరేందర్ ఉన్నారు. అలాగే రామడు